ఆరోగ్యాంధ్రప్రదేశ్... ప్రభుత్వ లక్ష్యం

• జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పెట్నికోట గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీ చైర్మన్ పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ప్రజలతో పాటు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ వ్యాధుల ప్రభావం ఉన్న వాళ్లకు ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయాలని డాక్టర్లకు సూచించారు. ఈసందర్భంగా జెడ్పీచైర్మన్ మాట్లాడుతు ప్రజల ఆరోగ్యం కోసం ఎవరికి రాని ఆలోచన మన జగనన్నకు వచ్చిందన్నారు. గ్రామస్థాయి నుంచే వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ క్రిష్టారెడ్డి, నాయకులు సోమశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నందిపాడు సర్పంచ్ గుర్విరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆయుష్మాన్‌భవ కార్డు అందజేస్తున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

బనగానపల్లె : మండలంలోని మీరాపురం గ్రామంలో గురువారం ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు శివశంకరుడు, సోహెల్ బాబు, ఫిరోజ్, మంగ్యానాయక్, లక్ష్మీ, శైలజ మీరాపురం, కటికవానికుంట, ఫతేనగర్ గ్రామాలకు చెందిన 1,124 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాగంటి ఆలయ చైర్మన్ తొటబుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు బత్తులరామ్మోహన్ రెడ్డి, మల్లేశ్వరరెడ్డి, జగదీశ్వరరెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ నల్లగట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సొంత గ్రామంలోనే మెరుగైన వైద్యం

సంజామల: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సొంత గ్రామంలో మెరుగైన వైద్యం అందించాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండల వైస్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ముదిగేడు గ్రామంలో గురువారం ఎంపీడీఓ నాగకుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సీనియర్ వైద్యులు వినోద్ కుమార్, ప్రియాంక, మృదుర, లిఖిత 613 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 14 మందిని జిల్లా ఆసుపత్రికి సిఫారసు చేశారు. హెల్త్ క్యాంప్‌ను పరిశీలించిన వైఎస్ ఎంపీపీ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ముదిగేడు, ఎగ్గోని సర్పంచ్ అరుణ, అసద్ అల్లిఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సుధ



మహిళకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



ముదిగేడు గ్రామంలో మందులు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్ రూరల్ : జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులో డాక్టర్లు ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని కామగాని కుంట్ల గ్రామంలో గురువారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వైద్యనిపుణులు 335 మందికి బీపీ, షుగర్, గుండె తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. క్యాంప్‌ను పరిశీలించిన ఎంపీపీ ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతిఒక్కరికీ వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామచంద్రుడు, సర్పంచ్‌లు రాధమ్మ, ఉల్చాల మద్దిలేటి, సుంకులమ్మ, డాక్టర్ అఖిల్, వైఎస్సార్ సీపీ నాయకులు వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలీస్ సేవలపై అవగాహన



ఆయుధాల వినియోగం తీరును వివరిస్తున్న ఎస్ఐ రమేష్‌రెడ్డి

కొలిమిగుండ్ల: పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖ నిర్వహించే వివిధ సేవలపై అవగాహన కల్పించారు. ఆయుధాలు, వైర్‌లెస్ సెట్ తదితర విషయాలను వివరించారు. అదేవిధంగా మోడల్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు



మహిళకు ఆధార్ నమోదు చేస్తున్న దృశ్యం

సంజామల: మండల మండల కేంద్రాలకు వెళ్లకుండా గ్రామాల సచివాలయంలోనే ప్రజలకు ఆధార్ సేవలను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. ముక్కమల్ల, కమలపూరి సచివాలయాల్లో గురువారం నిర్వహించిన ప్రత్యేక క్యాంప్‌లో ప్రజలు ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు చేయించుకున్నారు. 21 మంది ఆధార్ సేవలు వినియోగించుకున్నారని ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. నెలకోసారి నిర్వహించే ఆధార్ ప్రత్యేక క్యాంప్ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

ఆర్టీసీ కార్గో సేవలు సద్వినియోగం చేసుకోండి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

డోన్ టౌన్ : ప్రజలకు మరింత సేవలు అందించేందుకు ఆర్టీసీలో కార్గో పార్సిల్ సర్వీసును ప్రవేశ పెట్టడంతో పాటు డోర్ డెలివరీ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు డోన్ డిపో మేనేజర్ శశిభూషణ్ తెలిపారు. కార్గో డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గురువారం ఆయన సిబ్బందితో కలిసి స్థానిక డిపోలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 84 నగరాల్లో డోర్ డెలివరీ సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. పది కిలో మీటర్ల పరిధి వరకు 50 కిలోల వస్తువులను ఉచితంగా డోర్ డెలివరీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వ్యక్తిపై దాడి

డోన్ టౌన్ : పట్టణంలోని తారకరామనగర్‌లో కృష్ణగిరి మండలం కంభాలపాడు 104 వాహనం డ్రైవర్ వెంకటేష్‌పై సమీప బంధువు సుధాకర్ కర్రతో దాడి చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. శుక్రవారం పట్టణానికి వచ్చిన బాధితుడు తారకరామనగర్‌లో ఉన్న అన్న మధు ఇంటి వద్దకు వెళ్లగా అదే సమయంలో అన్నకు చెందిన బంక్ మీద సుధాకర్ రాళ్లు వేశాడు. ఎందుకు వేస్తున్నావు అని ప్రశ్నించినందుకు నీవు ఎవ్వరు నన్ను అడగటానికి అంటూ వెంకటేష్‌పై సుధాకర్ కర్రతో దాడికి పాల్పడగా తలకు గాయమైందని పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్‌ను పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఏపీఎం

బేతంచెర్ల: అర్హులైన పొదుపు మహిళలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. మండల వైకేపీ ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలంలోని పొదుపు గ్రూపు సభ్యుల ప్రగతిపై చర్చించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ట్రెజరర్ కన్యాకుమారి పాల్గొన్నారు.

28 నుంచి మౌలాలి స్వామి ఉరుసు

బేతంచెర్ల: మండల పరిధిలోని సిమెంట్ నగర్‌లో ఈనెల 28 నుంచి ప్రారంభమయ్యే మౌలాలి స్వామి స్వామి దర్గా ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలని ధర్మకర్త ఖాదర్ బాషా గురువారం తెలిపారు. 28న శనివారం సాయంత్ర గంధం, ఆదివారం ఉరుసు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంధం, ఉరుసు వేడుకలను విజయవంతం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు.

ఓటర్ల జాబితాపై సమావేశం

డోన్ టౌన్ : స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం ఓటర్ల జాబితాపై ఆర్డీఓ వెంకటరెడ్డి అఖిల పక్ష రాజకీయ పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కింద ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి అయిన వెంకటరెడ్డి రాజకీయ నాయకులకు ఓటర్ల జాబితాపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6, మార్పులు, చేర్పులు, తొలగింపులకు ఫారం 7,8 వినియోగించే తీరును వివరించారు. పకడ్బందీగా ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో డోన్, ప్యాపిలి తహసీల్దార్లు విద్యాసాగర్, చంద్రశేఖర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

మహర్షి వాల్మీకి పాటల సీడీ ఆవిష్కరణ

డోన్ : రామయణ మహా కావ్యం మానవుని నిత్య జీవత నడవడికను నిర్దేశిస్తుందని వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శి శీలం భాస్కర్‌నాయుడు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, వీఆర్‌పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వలిసెల రామకృష్ణ అన్నారు. స్థానిక వాల్మీకి విగ్రహం వద్ద గురువారం ప్రముఖ చెక్క భజన కళాకారుడు రాంపల్లె శ్రీను గానం చేసిన వందనాలయ్య వాల్మీకి అనే పాటల సీడీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం వాల్మీకి విగ్రహం వద్ద ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిందని, వాల్మీకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పాటల సీడీని ప్రజల ముందుకు తీసుకొచ్చిన సంగాల శీనయ్య, గుమ్మకొండ చిన్న హనుమన్న, విక్రం, అంజి, వెంకట్రాముడులతో పాటు వ్యాఖ్యాత ఈశ్వరరెడ్డిని వారు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఉంగరానిగుండ్ల చిన్నమద్ది, కౌన్సిలరు ఆర్ట్ రమణ, శివరామకృష్ణ, అశోక్, వెంకట్రాముడు, పాలరాజు, మిద్దెపల్లె గోవిందు, జయరాముడు, ఆర్మీ రామయ్య, పెద్దయ్య, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సీడీని ఆవిష్కరిస్తున్న వాల్మీకి నాయకులు

వాల్మీకి ఉత్సవాలను విజయవంతం చేయండి

బేతంచెర్ల: మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలో ఈనెల 28న నిర్వహించే వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీ కృష్ణ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పాత బస్టాండులో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వాల్మీకి సోదరులు విజయవంతం చేయాలన్నారు.

ప్రణాళికతో చదవాలి

ప్యాపిలి: విద్యార్థులు మంచి ప్రణాళికను రూపొందించుకుని చదవాలని మార్కాపురం సబ్ కోర్టు జడ్జి దేవేంద్రరెడ్డి సూచించారు. పెద్దపొదిళ్ల గ్రామానికి చెందిన ఆయన మండల కేంద్రం ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలలో 1982–83లో పదవ తరగతి చదివారు. స్వగ్రామానికి వచ్చిన ఆయన తాను చదువుకున్న పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే ఇప్పటి నుంచే విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది జడ్జి దేవేంద్రరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నెల్లూరప్ప తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న దేవేంద్రరెడ్డి

సంక్షిప్తం

28న మద్దిలేటయ్య ఆలయం మూసివేత

బేతంచెర్ల: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయాన్ని ఈనెల 28వ తేదీ శనివారం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం చంద్రగ్రహణం సందర్భంగా మూసి వేస్తున్నట్లు ఈఓ పాండు రంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయ సంప్రోక్షణ అనంతరం స్వామి, అమ్మ వార్లకు ప్రత్యేక పూజల నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు.

వర్షం కోసం విరాట పర్వం పఠనం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని మీర్జాపురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం వర్షం కోసం విరాట పర్వం పఠనం చేశారు. ప్రత్యేక పూజల అనంతరం బాచేపల్లెకు చెందిన నరేష్‌బాబు ఆధ్వర్యంలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5వరకు విరాటపర్వంలోని 1624 శ్లోకాలను పఠనం చేశారు.

31న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోవెలకుంట్ల: ఈ నెల 31వ తేదీన నిర్వహించనున్న ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివబాలకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆ యూనియన్ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశ స్వాతంత్రానికి ముందు నుంచి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ అనేక ఉద్యమాలు చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు హసన్, కుళాయిస్వామి, సుబ్బయ్య పాల్గొన్నారు.

నేడు గుళ్లదూర్తిలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్లదూర్తి గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సయ్యదున్నీసా తెలిపారు. వైద్య శిబిరంలో నలుగురు డాక్టర్లు రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే శనివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని 1వ గ్రామ సచివాలయ పరిధిలో హెల్త్ క్యాంప్ కొనసాగుతుందని ఈఓ గోపినాథ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు.

నేడు తిమ్మాపురంలో..

బనగానపల్లె రూరల్: మండలంలోని తిమ్మాపురంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు. ప్రభుత్వ వైద్యులు లక్ష్మీ, సోహెల్‌బాబు, శివశంకరుడు తదితరులు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తారన్నారు.

నేడు ఆధార్ ప్రత్యేక క్యాంప్

సంజామల: మండల పరిధిలోని ఆకుమల్ల, కానాల గ్రామాల సచివాలయాల్లో శుక్రవారం ఆధార్ ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. కొత్తగా ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులు తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక్క రోజు జరిగే ప్రత్యేక క్యాంప్‌ను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు, రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : స్థానిక నంద్యాల రైల్వే లైన్‌కు సంబంధించి డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాల మార్పు చేస్తున్నందున శుక్ర, శనివారాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతపేట, అమ్మవారి శాల, పెద్దమ్మ గుడి, నగరేశ్వర దేవాలయం, మాలిక్ బాబా గుడి రోడ్డు, లెప్రసీ కాలనీ తదితర ప్రాంతాల్లో రెండు రోజుల పాటు ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

మహిళ అదృశ్యం

కోవెలకుంట్ల: పట్టణానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఎస్ఐ అందించిన సమాచారం మేరకు.. కోవెలకుంట్లకు చెందిన రేష్మఅనే మహిళ ఉదయం షాపింగ్ నిమిత్తం ఇంట్లో నుంచి బయటకు వచ్చి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద విచారించినా ఆచూకీ లభ్యం కాకపోవడం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం



జగనన్న కాలనీ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: ప్రతిఒక్కరికీ సొంతిళ్లు ఉండాలన్నది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు పంపిణీ చేయడంతోపాటు గృహాలను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హామీ ఇచ్చారు. అవుకు పట్టణానికి చెందిన దాదాపు 400 మంది ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో గురువారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే కాటసాని మరో జగనన్న కాలనీ ఏర్పాటుకు నమాజ్ కొండ, ఎస్సార్‌బీసీ సమీపంలో స్థలాలను పరిశీలించారు. జగనన్న కాలనీ ఏర్పాటుకు స్థలాలు అనుకూలతపై తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ ప్రసాద్ బాబుతో ఎమ్మెల్యే చర్చించారు. అదేవిధంగా కొండపై వెలసిన మద్దిలేటి స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అవుకు పట్టణ సమీపాన జగనన్న కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణాలను ఎమ్మెల్యే పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని గుర్తించాలని తహసీల్దార్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. తదనంతరం ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ పేదలందరికీ సొంతిళ్లు ఉండాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న కాలనీల పేరిట ఊళ్లనే నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. అవుకు పట్టణంలో మొదటి విడతలో 200పైగా ఇళ్ల పట్టాల పంపిణీ చేశామని, గృహ నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రెండవ విడతలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే మంచి అనువైన ప్రదేశంలోనే ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని, సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

మెప్మా ఉత్పత్తుల విక్రయానికి వసతి కల్పిస్తాం

డోన్ : స్వయం సమృద్ధి సాధించిన సంఘాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. స్థానిక పాత బస్టాండ్‌లో గురువారం మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను కమిషనర్ వెంకట్రామిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో మహిళా సాధికారత సాధ్యం అయ్యిందన్నారు. ఆహా క్యాంటిన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు వారి సహాయకులకు అతి తక్కువ ధరలకు రుచికరమైన, నాణ్యమైన ఆహార పదార్థలను అందించడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాలు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు శాశ్వతంగా మార్కెట్‌లో స్థలం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మెప్మా ఏపీఎం సుజాత, మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఆర్పీలు పాల్గొన్నారు.



మెప్మా ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేష్

బైపాస్ రోడ్డు నిర్మాణంతో మరింత సౌకర్యం

కొలిమిగుండ్ల: బెలుం గుహల సమీపం నుంచి బెలుం శింగవరం రోడ్డు వరకు నిర్మించనున్న బైపాస్ రోడ్డు నిర్మాణంతో వాహన చోదకులకు మరింత సౌకర్యంగా మారుతుందని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గురువారం పంచాయితీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు,గ్రామ నాయకులతో కలిసి గుహల సమీపం నుంచి 2కి.మీ మేర ఏర్పాటు చేయనున్న రోడ్డుపై నడుచుకుంటూ పరిశీలించారు. ఈసందర్భంగా జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ బెలుం గ్రామంలోని ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.1.25 కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులకు వారం రోజుల్లో భూమి పూజ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 15 అడుగుల వెడల్పుతో తారురోడ్డు నిర్మించబోతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాచం మహేశ్వరెడ్డి, పీఆర్ ఏఈ అన్వర్ హుశేన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, నాయకులు బాచం వెంకటసుబ్బారెడ్డి, మొలక హుశేని తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల

ఎస్సార్‌బీసీ ఆయకట్టు కళకళ!

బనగానపల్లె : ఎస్సార్‌బీసీ ఆయకట్టు సాగు చేసిన పంటలు కళకళలాడుతున్నాయి. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ ఎస్సార్‌బీసీ కాల్వకు సమృద్ధిగా నీరు వస్తుండడంతో పంటలు పచ్చగా మెరుస్తున్నాయి. బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, పాణ్యం, గడివేముల, నంద్యాల మండలాల పరిధిలో ఎస్సార్‌బీసీ కాల్వ కింద 1.62 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వరి, మిరప మొక్కజొన్న, వేరుశనగ, పత్తి తదితర పంటలను రైతులు సాగు చేశారు. వర్షాలు కురువనందున సాగునీరు రాదేమోనని రైతులు భావించారు. అయితే సాగునీరు అందుతండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి మట్టం తక్కువగా ఉన్నప్పటికీ గోరుకల్లు రిజర్వాయర్‌లో సుమారు 8 టీఎంల నిల్వ ఉందంటున్న అధికారులు భరోసా రైతులకు ధైర్యాన్నిచ్చింది. ఎస్సార్‌బీసీ కాల్వ పారుతుండడంతో సమీప బోరుబావుల భూగర్భజలాలు సమృద్ధిగా ఉన్నాయి. వ్యవసాయబోర్ల కింద దాదాపు 60వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు పేర్కొంటున్నారు.

డిసెంబర్ చివరి వరకు ఎస్సార్‌బీసీకి నీటి విడుదల

గోరుకల్లు రిజర్వాయర్ నుంచి ఎస్సార్‌బీసీ ద్వారా డిసెంబర్ చివర వరకు నీటిని విడుదల చేస్తున్నట్లు రిజర్వాయర్ ఈఈ సుబకుమార్ గురువారం తెలిపారు. ఎస్సార్‌బీసీ ఆయకట్టు పరిధిలో ఉన్న భూములకు ఆరుతడి పంటల సాగునిమిత్తం ఆన్ అండ్‌ఆఫ్ పద్ధతి ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆరుతడి పంటలకు ఈ నీటిని వినియోగించుకోవాలని సూచించారు.



నిండుగా వరిపైరు



సాగులో ఉన్న మిరప పంట



పచ్చగా మొక్కజొన్న పంట



సాగు చేసిన వేరుశనగ పంట

పంట నమోదు జాబితా ప్రదర్శన

డోన్ రూరల్ : పంట నమోదు చేసుకున్న రైతులు ఏమైన తప్పులు ఉంటే జాబితాలో చూసుకోవాలని ఏఓ అధికారి అబ్దుల్‌షఫి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురంలో గురువారం సర్పంచ్ రాధికతో కలిసి ఆయన పంట నమోదు జాబితాను రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించారు. ఏఓ మాట్లాడుతూ ఈనెల29 వరకు జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతుల వివరాలలో తప్పులు ఉంటే రాత పూర్వకంగా గ్రామ వ్యవసాయ సహాయకులకు అర్జీ పెట్టుకోవాలని సూచించారు.

బేతంచెర్ల: ఖరీఫ్ పంట సాగు నమోదుకు సంబంధించి సామాజిక తనిఖీ కోసం జాబితాను ఆయా ఆర్బీకేల ఆవరణంలో ప్రదర్శనగా ఉంచినట్లు ఏఓ కిరణ్ కుమార్ గురువారం తెలిపారు. ఇందులో అభ్యంతరాలు ఉంటే రైతులు ఆర్బీకే అగ్రి కల్చర్ అసిస్టెంట్ లేదా మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభ్యంతరాలపై ఫిర్యాదుకు ఈనెల 30 వరకు గడువు ఉందని ఈ సందర్భంగా ఏఓ తెలిపారు.